Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 44 హైదరాబాద్ 12 మంగళవారం నవంబర్ 2024 పేజీలు: 8 రూ.3/-

### తెలంగాణలో పోలీస్ శాఖ

## చురుకుగా ఉంది

### ప్రశ్నించే గొంతులను అణచివేస్తోంది

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

**సూర్యాపేట,నవంబర్11(తెలంగాణ వీణ):**



రాష్ట్రంలో సంవత్సర కాలంలోనే పరిస్థితులు అన్నీ తారుమారు అయ్యాయని, అభివృద్ధి ఆగిపోయి ప్రభుత్వ శాఖలు పడకేశాయని సూర్యాపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పోలీస్ శాఖ ఒక్కటే ప్రశ్నించే గొంతులను అణిచివేసేందుకు పని చేస్తుందన్నారు. స్కూళ్లలో పిల్లలు చనిపోతున్నారని, దవాఖానల్లో మందులు అందుబాటులో లేక డాక్టర్లు బయట నుంచి తెచ్చి వైద్యం చేస్తున్నారన్నారు.

## ఫార్మాసిటీతో వ్యవసాయానికి ఉరి

### పచ్చని పంటపొలాలు ధ్వంసం చేయడం దారుణం

### వికారాబాద్ ఘటనపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,నవంబర్11(తెలంగాణ వీణ):**



వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపు నిస్తున్నారు రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని అన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు.

### పాస్‌హోల్డర్లకు ఎసి బస్సుల్లో

## 10శాతం రాయితీ

### ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ప్రకటన

**హైదరాబాద్,నవంబర్11(తెలంగాణ వీణ):**



హైదరాబాద్ లోని మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాస్ దారులకు ఆర్టీసి శుభవార్త తెలిపింది. తమ దగ్గర ఉన్న బస్ పాస్ తో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ-గరుడ, తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్ లో 10 శాతం రాయితీని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ 10 శాతం డిస్కౌంట్ వర్తిస్తుంది. మెట్రో ఎక్స్ ప్రెస్ తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్ పాస్ దారులు ఈ రాయితీని పొందవచ్చు. వచ్చే ఏడాది జనవరి 31 వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉంటుంది. హైదరాబాద్ లో దాదాపు 70 వేల వరకు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాసులున్నాయి. వారిలో ఎక్కువగా వీకెండ్ లో సొంతూళ్లకు వెళ్తున్నారు.

వివరాలు 2లో



## మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను

# గెలిపించండి

### కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం

### మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి

### జాతీయ విద్యాదినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్11(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని,

వివరాలు 2లో



### ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

### కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్

**బెంగళూరు, నవంబర్ 11 (తెలంగాణ వీణ):**

కర్ణాటక ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ .. ఆ ఆరోపణలను నిరూపించాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ సవాల్ విసిరారు.


వివరాలు 2లో

### ఇప్పుడే ఢిల్లీకి వచ్చా..

## అప్పుడే వణికి పోతే ఎలా

### అమృత్ టెండర్లపై కెటిఆర్ సెటైర్లు

**న్యూఢిల్లీ,నవంబర్11(తెలంగాణ వీణ):**



అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేసేందుకు కేటీఆర్ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకోగానే కేటీఆర్ 'ఎక్స్‌లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. 'ఇప్పుడే ఢిల్లీలో అడుగు పెట్టా.. హైదరాబాద్‌లో అప్పుడే వణికిపోతే ఎలా?.. హైదరాబాద్‌లో ప్రకంపనలు కనిపిస్తున్నాయి'. అని కేటీఆర్ పేర్కొన్నారు. మరోవైపు.. కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయింలో విమర్శలు చేస్తున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి కేసులు విత్ డ్రా చేసుకునేందుకు ఢిల్లీ వెళ్ళారా.. మీ తప్పులు మాఫీ చేయించుకునేందుకు బీజేపీ నేతలను కలవడానికి ఢిల్లీ వెళ్లారా అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు



**న్యూఢిల్లీ,నవంబర్11(తెలంగాణ వీణ):**



భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు.

వివరాలు 2లో

### సీఎం రేవంత్ అవగాహనా రాహిత్యం కావాలనే కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నాడు

### పాలమూరు రంగారెడ్డి పథకాన్ని 90శాతం పనులు కేసీఆర్ పూర్తి చేశారు

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 11(తెలంగాణ వీణ):**



పాలమూరు జిల్లాను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారనడం సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ వందల కేసులు వేసినా కుట్రలను చేధించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పనులు పూర్తి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిదని చెప్పారు. కేవలం రూ.200 కోట్లు ఇస్తే ఎత్తిపోతల పథకంలో ఎలక్ట్రికల్ పనులు ముందుకు సాగుతాయన్నారు. పాలమూరు బిడ్డగా చెప్పుకుంటున్న ముఖ్య మంత్రికి కనీసం రూ.200 కోట్లు ఇచ్చే తీరిక లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 339 రోజులు గడుస్తున్నా పాలమూరు బిడ్డకు ఈ ప్రాంత ప్రాజెక్టుల మీద అర్ధగంట సమీక్ష చేసే తీరిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో

### ఉల్లి మరింత

## ఘాటు

### కిలో రూ.70 నుంచి రూ.80

**న్యూఢిల్లీ, నవంబర్ 11 (తెలంగాణ వీణ):**

దేశంలో ఉల్లి ఘాటు మరింత పెరిగింది. నిన్న మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్లలో రూ.40-60 పలికిన కిలో ఉల్లి ధర.. ఇప్పుడు ఏకంగా రూ.70-80కి చేరింది. దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

వివరాలు 2లో



Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12260
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడమే వారి లక్ష్యం !

కాశ్మీర్‌ను రావణకాష్టంగా రగల్చడమే అక్కడి రాజకీయ పార్టీల లక్ష్యంగా ఉంది. దానిని రగల్చడం ద్వారా చలి మంటలు కాచుకున్న అబ్దుల్లాలు, ముఫ్తీలు ఇప్పుడు 370 రద్దుతో దిక్కుతోచకుండా ఉన్నాయి. పాక్ తీవ్రవాదులకు వత్తాసు పలికేలా రాజకీయ పార్టీల చర్యలు ఉన్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీ కూడా మినహాయింపు కాదు. అడపాదడపా అది చి÷–చు పెడుతూనే ఉంటుంది. ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకో వాలని ఫరూక్ అబ్దుల్లా అంటారు. అలాగే పాక్‌తో చర్చలు జరపాలని కూడా ఆయన కోరుకుంటాడు. 370 ఆర్టికల్ ఎత్తేయాయలని సిఎం పీఠం అధిష్టించిన చిన్న అబ్దుల్లా పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు కాశ్మీర్ భూతల స్వర్గంగా ఉండాలి. అక్కడి హిందువులు ఊచకోతలకు గురవ్వాలి. మతమార్పిళ్లకు ఆజ్యం పోయాలి. ఇలా దాదాపుగా 70 ఏళ్ల అరాచకం సాగింది. మరోమారు దానినే కొనసాగించాలని ఈ పార్టీలు పట్టుబడుతున్నాయి. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 370 ఆర్టికల్ పునరుద్దరణ కోరుతూ యుద్ధవాతా వరణం సృష్టించారు ఆర్టికల్ 370 పునరుద్ధరించాలంటూ ఇంజనీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తెహాద్ పార్టీ ఏకైక ఎమ్మెల్యే ఖుర్షీద్ షేక్ ప్లకార్డు ప్రదర్శించి తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు పరస్పరం దాడి చేసుకోవడం దారుణం కాక మరోటి కాదు. ఐదేళ్ళక్రితం కేంద్రం తొలగించిన 370, 32 (ఏ)లను తిరిగి పునరుద్దరించాలంటూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. బీజేపీ అడ్డుపడటంతో రచ్చ సాగింది. నేషనల్ కాన్ఫరెన్స్,కాంగ్రెస్ జాతి వ్యతిరేకశక్తులతో, ఉగ్రవాదులతో చేయికలిపారంటూ బిజెపి పార్టీ విమర్శలు చేయడం జరిగింది. నిజానికి ఇక్కడ జరుగుతున్నది ఇదే. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రత్యేక ప్రతిపత్తి అంశం ఘర్షణకూ, గందరగోళానికీ కారణాకి కాంగ్రెస్, నేషనల్ కానఫరెన్స్‌లు బాధ్యత వహించాలి. 370 ఆర్టికల్ ఉంటే ఇష్టారాజ్యంగా ఏలవచ్చన్నది ఈ రెండు పార్టీల వ్యూహం. గత 70 ఏళ్లలో ఇది రుజువయ్యింది. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఉగ్రవాద నిర్మూలనకు పాటుపడకుండా ఇప్పుడు తేనెతుట్టెను కదపడం మంచిది కాదు. ఇప్పటికైనా కాశ్మీర్‌లో రాజకీయ అధికారం అనుభవించిన పార్టీలు బుద్ధి తెచ్చుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని గుర్తించాలి. కేంద్రం కూడా పరిణామాలను చూసి జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. కంఠంలో ప్రాణం ఉండగా ప్రత్యేకప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్ పునరుద్దరణ జరగదని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆర్టికల్ 370 ముగిసిన చరిత్ర. ఇది పెట్టడం ద్వారా నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పెద్ద తప్పిదమే చేశారు. దానిని సరిదిద్దడం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాలు దేశానికి మేలు చేశారు. అందుకే దాని ఊసెత్తడమే దేశద్రోహమని ఖచ్చితంగా బీజేపీ నేతలు, దేశ ప్రజలు ఆగరహిస్తున్నారు. మరోపక్క ప్రత్యేకప్రతిపత్తిని అభ్యర్థించడం ద్వారా ఎన్నికల ప్రచారంలో తాను ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా నేషనల్ కాన్ఫరెన్స్ అడుగులు వేసినట్టూ అయింది. ప్రత్యేకప్రతిపత్తి, ఇతర రాజ్యాంగబద్ధమైన హామీలు కల్పించే విషయంలో కొత్తగా ఎన్నికైన జమ్మూకశ్మీర్ ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు ఆరంభించాలని ఆ తీర్మానం కోరింది. అలనాటి 370 రద్దు నిర్ణయాన్ని తప్పుబట్టకుండా, ఇప్పుడు ఆ సంఖ్యను ప్రస్తావించ కుండా తీర్మానం చేయడం వల్ల ఏ ప్రయోజనమూ లేదని పీడీపీ వాదిస్తోంది. 370 ఆర్టికల్ ద్దు తరవాత ఐదేళ్ళుగా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే దారికి వస్తున్నాయి. అయితే దీనిని వమ్ము చేయాలని పాక్ ప్రేరేపిత తీవ్రవాదులు యత్నిస్తూనే ఉన్నారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని పక్కన పెట్టి అక్కడ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ఉగ్రవాదులను ఏరివేసే చర్యలకు దిగడం మంచిది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో 370 ఆర్టికల్ పొందుపర్చడం ద్వారా నెహ్రూ అక్కడ అగ్గి రాశారు. ఆక్రమిత కాశ్మీర్ గురించి మాట్లాడకుండా 370 గురించి మాట్లాడడం దారుణం కాక మరోటి కాదు. కేంద్రంలో రెండవ తడవ 2019లో బిజెపి అధికారంలోకి రాగానే ఏకపక్షంగా 370 ఆర్టికల్‌ను, అందుకనుగుణమైన 35–ఎను తొలగించింది. ఒక రాష్ట్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. దీంతో దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఇది ప్రజల ఆకాంక్ష అన్నది విపక్ష పార్టీలు గుర్తించాలి. 370 ఆర్టికల్ ద్వారా జమ్ము కాశ్మీర్‌కు లభించిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కోరుకోవడంలో అర్థం లేదు. అసలు ప్రత్యేక హోదాలన్న డిమాండ్లు లేకుండా చేయాలి. 370 ఆర్టికల్ రద్దు చేశాక నెలల పర్యంతం భద్రతా బలగాల పహారాలో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. అయినా పక్కలో బల్లెంలా పాక్ తన కుయుక్తులను ఆపడం లేదు. దీనిని నిలదీయాల్సిన కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు అది పక్కన పెట్టి పాత 370 కోసం డిమాండ్ చేయడం కేవలం రాజకీయ లబ్ది కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్లుగా తిరుగులేని అధికారం అనుభవించిన కాశ్మీర్ పార్టీలు,కాంగ్రెస్‌లు తమ విద్వేష రాజకీయాలను కొనసాగిస్తోంది. జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ ద్వారా అక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. అలాగే ప్రత్యేక హోదాను కాశ్మీర్‌కే కాకుండా దేశంలోని ఏ ఇతర రాష్ట్రాలకు ఆమోదించరాదు. ఇది దేశ ఐక్యతను దెబ్బతీస్తుంది. రాజ్యాంగంపై వారికి నమ్మకం కలిగించడం, ఈ దేశ పౌరులమన్న విశ్వాసం పెంపొందించడం ద్వారా కాశ్మీరీలు రాజకీయ పార్టీల కుయుక్తులకు దూరంగా ఉండాలి. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం. దీనిని ఎవరూ కాదనలేరు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా రాబట్టాలి. ఇప్పుడు అందుకోసం పోరాడాలి. అపపుడే పాక్ కుయుక్తులను కట్టిపెట్టలం.

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

## ఫార్మాసిటీతో వ్యవసాయానికి ఉరి

మొదటి పేజీ తరువాయి

రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు దగ్గరగా కాలుష్యం లేకుండా జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నారంటూ మండిపడ్డారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందన్నారు. 'నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## పాస్‌హోల్డర్లకు ఏసి బస్సుల్లో 10శాతం రాయితీ

ఈ నేపథ్యంలోనే బస్ పాసుదారుల సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్ సైట్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని రాయితీని పొందవచ్చు. జనరల్ బస్ పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించు కోవాలని కోరుతున్నాం.' అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు.

## ఉద్రిక్తంగా ఫార్మా భూసేకరణ

### కలెక్టర్ తదితరులపై గ్రామస్థుల దాడి

వికారాబాద్,నవంబర్11(తెలంగాణ వీణ):



జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌పై దాడి జరిగింది. కలెక్టర్ తోపాటు పలువురు అధికారులను రాళ్లతో తరిమికొట్టారు. ఈ ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో జరిగింది. ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణకు కలెక్టర్ ప్రతిక్ జైన్,కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పలువురు అధికారులు వెళ్లారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వాలంటూ రైతులను, గ్రామస్తులను కలెక్టర్, అధికారులు కోరారు. తాము భూములు ఇవ్వమంటూ ఒక్కసారిగా కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడి నుంచి వెళ్ళిపోతున్న కలెక్టర్, అధికారుల వాహనాలను వెంబడించి రాళ్లు, కర్రలతో దాడికి యత్నించారు. ఈ దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ క్రమంలోలగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేశారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రాయసేకణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరంగా ఉండటం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించారు. ఇంతలోనే ఆందోళన మొదలైంది. ఈ క్రమంలో ఓ మహిళ.. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుంచి వచ్చి భుజంపై కొట్టింది. దీంతో ఆయన ముందకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు తమ ఆందోళనను తీవ్ర తరం చేశారు. అధికారులకు సంబంధించిన మూడు కార్లను ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థుల బారి నుంచి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఉద్రిక్తత కొనసాగుతోంది.

## లారీ కింద ఇరుకున్న మహిళ

### గమనించి రక్షించిన మంత్రి బండి సంజయ్

కరీంనగర్,నవంబర్11(తెలంగాణ వీణ):



కేంద్రమంత్రి బండి సంజయ్ మానవత్వం చాటుకున్నారు. లారీ కింద ఇరుక్కున్న మహిళకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సాయం చేయడంతోపాటు.. వైద్య ఖర్చులు ఇస్తానని హామీనిచ్చారు.. అటుగా వెళ్తున్న బండి సంజయ్.. లారీ కింద చిక్కుకున్న మహిళను చూసి చలించిపోయారు. వెంటనే కాన్వాయ్ ను ఆపి.. అటువైపు వెళ్తున్న లారీలను ఆపి జాకీలు తెప్పించి మహిళను రక్షించారు. హుజురాబాద్ మండలం సింగపూర్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. మానకొండూరు మండలం ఖిల్లడ గ్రామానికి చెందిన దివ్యశ్రీ అనే మహిళ లారీ కింద చిక్కుకుంది.. కేకలు వేయడంతో హుజూరాబాద్ సమీపంలోని సింగాపూర్ శివారులో కొద్దిదూరం వెళ్లాక లారీని ఆపేశాడు డ్రైవర్.. అయితే.. లారీ టైర్ కింద జుట్టు ఇరుక్కోవడంతో ఆ మహిళ సాయం కోసం ఆర్తనాదాలు చేసింది.. ఈ క్రమంలో అటుగా ములుగు వెళ్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. మహిళను చూసి ఘటన స్థలం వద్ద ఆగారు.

## తెలంగాణలో పోలీస్ శాఖ చురుకుగా ఉంది

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కట్టించే శాఖ జాడలేదు కానీ కూలగొట్టే శాఖ మాత్రం ఉందని ఎద్దేవా చేశారు. నల్లగొండలో సినిమా సెట్టింగ్ కన్నా అధ్వానంగా పత్తి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి ప్రారంభించినట్లు ఫొటోలకు ఫోజు ఇచ్చారు. కానీ, నేటి వరకు కొనుగోలు జరగడం లేదు. వడ్లు, పత్తి కొనుగోలు చేయకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. వందల కోట్ల కుంభకోణం ఉందని, అది బయట పెడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు. వికారాబాద్‌లో అధికారులపై ప్రజలు దాడి చేయడం ప్రభుత్వ పరిపాలన విధానానికి నిదర్శనమన్నారు.మోసపూరిత మాటలను ప్రజలు ప్రశ్నిస్తున్నారని వారిని భయపెట్టేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాను దిగజార్చారు. సోయ లేకుండా మాట్లాడుతూ మంత్రులు వారి నైజం బయట పెట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని, మూసీ నీళ్లతో వాళ్ల నోర్లు బాగు చేసుకోవాలన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

మొదటి పేజీ తరువాయి

ఆరోపణలు నిజమని రుజువైతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. నిరూపించలేకపోతే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, రెండు రోజుల క్రితం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ మాట్లాడుతూ.. కర్ణాటక ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ వాడుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. ఆ రాష్ట్రం కాంగ్రెస్ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంగా మారిపోతుంది. ఇప్పుడు కాంగ్రెస్ రాజ కుటుంబానికి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఏటీఎంలుగా మారిపోయాయి. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతుంటే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వసూళ్లకు పాల్పడుతున్నది. మహారాష్ట్రలో ఎన్నికల కోసం తెలంగాణ, కర్ణాటకలో వసూళ్లు రెట్టింపయ్యాయని ప్రజలు చెప్తున్నారు. కర్ణాటకలోని లిక్కర్ వ్యాపారుల నుంచి రూ.700 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి.' అని మోదీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోదీ ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య ఖండించారు. నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. కర్ణాటక కాంగ్రెస్ ఎక్సైజ్ శాఖలో కుంభకోణానికి పాల్పడిందని మోదీ ఆరోపించారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో ఖర్చుచేసేందుకు రూ.700 కోట్లు సమీకరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. ఈరోజు నేను ప్రధానికి ఓ సవాల్ విసురుతున్నా. ఆయన చేసిన ఆరోపణలను నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా. నిరూపించకపోతే ఆయన పాలిటిక్స్ నుంచి తప్పుకోవాలి' అని సిద్ధరామయ్య అన్నారు. కాగా, కర్ణాటక వైన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఇటీవల ఎక్సైజ్ విభాగంపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్‌ను లక్ష్యంగా చేసుకుంది. లైసెన్సులు మంజూరు చేసేందుకు, ట్రాన్స్‌ఫర్ల కోసం రూ. 30 లక్షల నుంచి రూ. 70 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఆరోపించింది. గత ఏడాది కాలంలో ఇలా 1000 లైసెన్సులను అక్రమంగా కేటాయించారని, ఫలితంగా రూ. 300–700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించింది.

## ఉల్లి మరింత ఘాటు

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో కిలో ఉల్లి ధర రూ.80గా ఉంది. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఉల్లి ధరలు ఇదేవిధంగా కొనసాగుతున్నాయి. ఉల్లితో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు ఇంట్లో వంట వండుకోలేని పరిస్థితి. చాలీచాలని జీతాలకు తోడు పెరుగుతున్న నిత్యావసర ధరలు మరింత భారంగా మారాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని చెబుతున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి ధర కూడా రెట్టింపు కావడంతో కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నదని కొనుగోలుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల ధరలను తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సీఎం రేవంత్ అవగాహనా రాహిత్యం

మొదటి పేజీ తరువాయి

వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే ప్రాజెక్టుల పరిశీలన పేరుతో పర్యటన పెట్టుకున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆ పంప్ హౌస్ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. కనీసం సమీక్ష చేయలేదని వెల్లడించారు. కృష్ణా నీళ్లు సముద్రం పాలవుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారని, మీది నిర్లక్ష్యమా.. కేసీఆర్‌ది నిర్లక్ష్యమా.. అని ప్రశ్నించారు. కేవలం 40 నుంచి 50 రోజులు పనిచేస్తే పాలమూరు ఎత్తిపోతల కింద నిర్మించిన రిజర్వాయర్లలో నీళ్లు నింపుకునే అవకాశం ఉందని, అయినా 11 నెలలుగా ప్రభుత్వం పనులను గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు మళ్లొచ్చే వానాకాలం వరకు సాగునీళ్లను కోల్పోయినట్లేనని చెప్పారు. గత 11 నెలల్లో సీఎం రేవంత్ 26 సార్లు ఢిల్లీకి, పలుమార్లు పక్క రాష్ట్రాలకు, మూడు సార్లు విదేశాలకు వెళ్లే తీరిక దొరికింది కానీ పాలమూరు ప్రాజెక్టుల గురించి చర్చించే సమయం లేదా అని ప్రశ్నించారు. మహరాష్ట్ర, కేరళ, యూపీ, ఝార?ండ్ రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికి తిరగడానికే సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. ఇక పాలన మీద, ప్రజల సమస్యల మీద స్పందించే సమయం ఎక్కడ ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు ఏం ఒరగబెట్టారని కాళ్లలో కట్టెలు పెట్టొద్దు, అభివృద్ధికి అడ్డుపడితే మట్టి మనుషుల చెమటలో కొట్టుకుపోతారు అంటూ భారీ డైలాగులు కొడుతున్నారని మండిపడ్డారు.

## మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి

మొదటి పేజీ తరువాయి

సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు. అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొదంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేష్

మర్యాదపూర్వంగా కలిసిన ఓయూ రీసర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహం.

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేష్ ని మర్యాదపూర్వంగా కలిసి, తెలంగాణలో ఉన్న ప్రాథమిక, ఉన్నత విద్య సంస్థల్లో పలు సమస్యలు, ప్రైవేట్ కాలేజీలలో జరుగుతున్న ఫీజుల దోపిడీలు, విద్యార్థిని విద్యార్థుల ఆత్మహత్యలతో పాటు,ఇతర విద్యారంగ సమస్యలపై, చర్చించిన తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్, ఓయూ రీసర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహం, సానుకూలంగా స్పందించిన విద్యా కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేష్ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.





## ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించే విధంగా ఉస్మానియా యూనివర్శిటీ అధికారులు చర్యలు తీసుకోవాలి

### ఏబీవీపీ భవదీయ అలివేలి రాజు

ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఉస్మానియా యూనివర్శిటీ

**తెలంగాణ వీణ/ఓయూ:**

చదువుల తల్లి,ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్శిటీలో సీట్ పొందిన విద్యార్థులకు హాస్టల్ మరియు మేస్ సదుపాయాలు కల్పించాడంలో అధికారులు నిర్లక్షం వహిస్తున్నారు. కొండంత ఆశలు పెట్టుకొని మంచి ర్యాంకులు సాధించి ఉస్మానియా యూనివర్శిటీలో విద్యాభ్యాసం చేయాలని వస్తున్న విద్యార్థులకు హాస్టల్ మరియు మేస్ వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు.ఈ అకాడమిక్ పిజి అడ్మిషన్ ప్రక్రియల్లో ఉస్మానియా యూనివర్శిటీలో మొదటి,రెండవ,మూడవ విడత కౌన్సెలింగ్లో యూనివర్శిటీలో సీట్ సంపాదించిన విద్యార్థులకు కనీస వసతులు కల్పించక పోవడం చాలా బాధాకరం.రెగ్యులర్ మరియు సెల్ఫ్ ఫైనాన్స్ పేర్లతో విభజించి యూనివర్శిటీలో నూతన విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించడం వల్ల విద్యార్థులు చాలా ఆవేదనకు గురవుతున్నారు.యూనివర్శిటీలో సీట్ పొందిన మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం విద్యార్థులకు యు ఎం ఎస్ పోర్టల్ ద్వారా హాస్టల్ మరియు మేస్ సదుపాయాలు ఉస్మానియా అధికారులు కల్పిస్తున్నారు, హాస్టల్లో వసతులు లేవు ,రూమ్లు లేవు అని ఇప్పుడు ఆ పోర్టల్ మూసి వేసి విద్యార్థులకు ఆన్లైన్ లో డిపాజిట్ కట్టకుండా హాస్టల్ అడ్మిషన్ ప్రక్రియను మూసి వేశారు.ఇప్పటికైనా ఉస్మానియా యూనివర్శిటీ అధికారులు విద్యార్థులకు హాస్టల్ మరియు మెస్ సదుపాయాలు కల్పించి విద్యార్థులకు దోహదపడాలి..



## వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని సిపిఎం వినతి

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ సిపిఎం కాప్రా సర్కిల్ కార్యదర్శి శ్రీనివాసులు ఆరోపించారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చక్రిపురం చౌరస్తా నుండి నాగార్జున నగర్ పోచమ్మ గుడి కుషాయిగూడ బస్ స్టాప్ కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్ ఈసీఐఎల్ చౌరస్తా కుషాయిగూడ బస్సు డిపో హౌసింగ్ బోర్డ్ ఫేస్ టు నుండి మల్లాపూర్ శివ హోటల్ జనప్రియ నాచారం చౌరస్తా వరకు గత ఎనిమిది నెలల నుండి 128 వీధి దీపాలు వెలగకపోవడం వలన రహదారులు అంధకారములు ఉన్నాయన్నారు. దీంతో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతా ఉన్నాయన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు విన్నవించినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో వీధి దీపాల సమస్య పైన ఫిర్యాదు చేసిన వెంటనే వీధి దీపాల సమస్య పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకునేటువంటి అధికారులు నేడు ప్రజా సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అంధకారంలో ఉన్న వీధి దీపాల సమస్యను పరిష్కరించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని ప్రజావాణిలో సంబంధిత మున్సిపల్ అధికారులకు మెమొరండం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సర్కిల్ కమిటీ సభ్యులు సిహెచ్.ప్రసాద్, డీకే దుర్గయ్య, జెన్నిలు ఉన్నారు.







## జర్నలిస్టు నేత మామిడి సోమయ్య పై తప్పుడు ప్రచారం

### -సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి

### -సైబర్ క్రైం డీసీపీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టు నేతలు

**తెలంగాణవీణ, హైదరాబాద్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పైన,అదే విధంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ, బ్రోచర్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పెట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, రాజశేఖర్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు తదితరులు హైదరాబాద్ లో సైబర్ క్రైం డీసీపీ కవిత ను కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో జర్నలిస్టుల సమస్యలపై పనిచేస్తున్న తమ సంఘం మీద, అదేవిధంగా మూడున్నర దశాబ్దాలుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పై కొందరు వ్యక్తులు లేనిపోని అభండాలు వేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తమ సంఘం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన యూసుఫ్ కు సంబంధించిన ఒక అక్రమ కేసు విషయంలో ఇటీవల తాము రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కలిసిన ఫోటో, యూసుఫ్ క్రిమినల్ అంటూ ఫోటో మార్ఫింగ్ చేసి పలు తప్పుడు ఆరోపణలతో బ్రోచర్ ను సృష్టించారని, దానిని సోషల్ మీడియాలో పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వైరల్ చేశారని వారు ఆరోపించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పై తప్పుడు ఆరోపణలతో సోషల్ మీడియాలో బ్రోచర్ ట్రోల్ చేసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వ్యక్తులను వెంటనే గుర్తించి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, దీని వెనుక ఎవరి కుట్ర ఉందో బయటపెట్టాలని వారు సైబర్ క్రైం డీసీపీని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా,తన్నీరు శ్రీనివాస్, ఈ. చంద్రశేఖర్,జగదీష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే. పాండురంగారావు, మాజీ నేషనల్ సభ్యులు పద్మనాభరావు, కంతేటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.






## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన ఆరుగురిపై కేసు నమోదు

**తెలంగాణవీణ, హైదరాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన ఎండీ యూసుఫ్ పై కల్పిత ఆరోపణలతో బ్రోచర్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన నలుగురు వ్యక్తులపై వేములవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లో వెళితే...వేములవాడకు చెందిన కొల్లూరు శ్రీనివాస్, బొద్దుల బాలకృష్ణ, గున్నాల నరేష్, ఖమ్మం రమాకాంత్, కొలగని చందు, దూస రాజేందర్ లు ఎండి యూసుఫ్ పై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫోటో మార్ఫింగ్ చేసి బ్రోచర్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పెట్టినట్టు వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఆరుగురిపై 296 బి,352, ఐటీ యాక్టులోని సెక్షన్ 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలన

### -మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్

**తెలంగాణ ,వీణ, ,మల్కాజ్గిరి.**

జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ అధికారులకు సూచించారు. సోమవారం మల్కాజ్గిరి డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో 15 లక్షలతో చెప్పటిన సీసీ రోడ్డు పనులును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధి పనులలో తప్పకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు తెలిపారు. వీలైనంత త్వరలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మాన్ హెూల్ లను పైకిలేపి రోడ్డుకు అనుగుణంగా పెంచాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు.వినాయక నగర్ చైనా బజార్ వద్ద నాలా ను పరిశీలించి వెంటనే డిసైలటింగ్ చెసి, నాలా ను పునర్నిర్మించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్,, ఏ. ఈ నవీన్, రమేష్, ప్రదీప్, నాని, రవి తదితరులు పాల్గొన్నారు.




## ఆహా కిచెన్స్ హెూటల్ ను ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ, ఉప్పల్**

చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ రిలయన్స్ సూపర్ మార్కెట్ పక్కన ఏర్పాటు చేసిన ఆహా కిచెన్స్ నూతన హెూటల్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి లాంచనంగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హెూటల్ యువ యజమానులు చైతన్య ,మురళి ని అభినందిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల గురించి వేచి చూడకుండా స్వయం ఉపాధి ఏర్పరచుకున్నందుకు అభినందిస్తూ నాణ్యమైన తిను పదార్థాలను సరసమైన ధరలో ప్రజలకు అందించాలని సూచించారు. ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రాజకుమార్, శ్రీనివాస్ యాదవ్, పిట్టల నరేష్, మాస శేఖర్, ఈరేలి రవీందర్ రెడ్డి, రామాంజనేయులు, రమేష్ గౌడ్, కిషోర్ నిరంజన్ ,సుఖ కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, ఆటో బాలు, మార్గ శీను గణేష్, భాను ,సంతోష్, ఫారూఖ్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా శ్రీశ్రీ జగధాత్రి, జంగధాంబ పూజలు....

## ముగిసిన అమ్మావారి నిమజ్జన ఘట్టం...

**తెలంగాణవీణ,**

అల్వాల్ మిలాన్ సంఘం ఆధ్వర్యంలో అల్వాల్ సర్కిల్ లోతుకుంటలోని శుభ శ్రీ గార్డెన్లో రెండు రోజుల పాటు నిర్వహించిన శ్రీశ్రీ శ్రీశ్రీ జగధాత్రి, జగధాంబ పూజలు ఘనంగా నిర్వహించారు. గత ఇరవై ఏళ్లుగా ఇక్కడ అమ్మవారి పూజలను అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నామని నిర్వహకులు తెలిపారు. రెండు రోజుల పాటు అమ్మవారికి పూజలు నిర్వహించి సోమవారం నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మిలాన్ సంఘం అధ్యక్షుడు తపస్ అధికారి, ప్రధాన కార్యదర్శి గోపి గంగూలీ, ప్రతినిధులు దేబ్నాథ్, తపన్ గంగూలీ, అశీస్ బోస్, కొలన్ బోస్, బీజేపి మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డిలతో పాటు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.ఇటికాల పురుషోత్తం సార్ కు శుభాకాంక్షలు తెలియజేసిన డి.బి.ఎస్.ఏ,డి.ఎం.ఎస్.ఏ,భీం ద్రమ్ సంఘాల విద్యార్థి నాయకులు

**తెలంగాణ వీణ/ఓయూ:**

డి.బి.ఎస్.ఏ,డి.ఎం.ఎస్.ఏ,భీం ద్రమ్ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.ఇటికాల పురుషోత్తం సార్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఓయూ రీసెర్చ్ స్కాలర్ డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ఇటికాల పురుషోత్తం సార్ ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా నియమించడాన్ని డి.బి.ఎస్.ఏ, డి.ఎం.ఎస్.ఏ,భీం ద్రమ్ సంఘాల సంఘాల తరుపున స్వాగతిస్తున్నాం అని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేసే సామర్థ్యం ప్రొ. ఇటికాల పురుషోత్తం సార్ కు ఉంది అని పేర్కొన్నాడు.రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే క్రమంలో డి.బి.ఎస్.ఏ,డి.ఎం.ఎస్.ఏ,భీం ద్రమ్ సంఘాల సహకారం ఉంటుంది అని పేర్కొన్నాడు.ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొ.ఇటికాల పురుషోత్తం సార్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్నత విద్యా విధానాన్ని చక్కదిద్దేందుకు కృషి చేస్తాము,తెలంగాణ విద్యా విధానం దేశానికి రోల్ మోడల్ గా చేసి చూపిస్తాము అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ ,ఏ.వి పటేల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇండ్రస్టీస్ అడిషనల్ డైరెక్టర్,మానిక్ ప్రభు తెలంగాణ రాష్ట్ర ఇండ్రస్టీస్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ మరియు రీసెర్చ్ స్కాలర్ సైదులు,డి.బి.ఎస్.ఏ వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ చిన్నా,ఖాందాన్ మీడియా సతీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యం

## -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి.**

నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.
సోమవారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఆండాళ్ నగర్లో 20 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సి.సి రోడ్డు పనులకు, మహాత్మా గాంధీ నగర్ స్మశాన వాటికలో 17 లక్షలతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పనులు ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ** అభివృద్ధి చేయడం కోసం అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని,అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేస్తే ప్రజలు ఇబ్బంది పడుతారని, ప్రజలను ఇబ్బంది పెట్టిన వారెవరూ కూడా నాయకుడని అనిపించుకోరని అన్నారు, అదే విధంగా కాంట్రాక్టర్లు కూడా నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ప్రజల సొమ్ము వృధాగా పోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడానికి స్థానిక



ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, అమీరుద్దీన్, వెంకన్న, రాము యాదవ్, భాగ్యనంద్ రావు, ఉస్మాన్, సంతోష్ నాయుడు, సాదిక్,వంశీ ముదిరాజ్, సందీప్ పల్లపు, ఆది నారాయణ, జోగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు ముఖ్యమే

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి.**

విద్య తో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు ముఖ్యమేనని గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన్ నగర్ లో సెంట్ మార్టిన్స్ స్కూల్లో వార్షికోత్సవ స్పోర్ట్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, ఎమ్మెల్యే ఫాదర్ మర్రి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్య తో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ,తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్ మార్టిన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధ హరికృష్ణన్ , చంద్రశేఖర్ యాదవ్, జై కిసాన్ యాదవ్ బిఆర్ఎస్ నేతలు మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు






# వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇవ్వాలి

## - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ, కాప్రా :**

వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా 6 వేల రూపాయలు ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో కాప్రా మునిసిపల్ కార్యాలయం నుండి ఈసీఐఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని వారికి మద్దతు తెలిపారు.వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని అలాగే మెట్రో ల్లో వికలాంగుల పాసులు అనుమతించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు మిర్పెట్ కార్పొరేటర్ ప్రభుదాస్ వికలంగుల సమాఖ్య ప్రతినిధులు బాబు జానీ కుంటి అంజి, లక్ష్మి, చంద్ర శేఖర్, పాండు నాయక్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




# జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు వినతి

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి.**

వినాయక నగర్ డివిజన్ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ పత్రంలో పలు కాలనీలోని సమస్యలను వివరించినట్లు తెలిపారు. జోనల్ కమిషన్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేట్ రాజ్యలక్ష్మి తెలిపారు.




# గౌతమ్ నగర్ డివిజన్లో అభివృద్ధి పనులు పరిశీలన - కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి.**

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రోడ్డు పనులు న్యూ మిర్యాలగూడ ఓల్డ్ మిర్యాలగూడ , రామాంజనేయ నగర్ లో ఈ పనులను డివిజన్ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు కాంగ్రెస్ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు ఫరీద్ గ పీవీ సత్యనారాయణ ,సంతోష్ రావు సాయికుమార్, శేఖర్ ,శ్రీకాంత్ ,సునీల్, వినయ్ యాదవ్ , ప్రశాంత్ యాదవ్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# జీహెచ్ఎంసీ ఐఆర్ టీ టెండర్స్ లో సుమారు రూ.4 కోట్ల గోల్ మాల్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

జీహెచ్ఎంసీ ఐఆర్ ట్ (ఇన్ స్టంట్ రిపేరింగ్ టీం) టెండర్స్ లో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని పలువురు జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు ఆరోపించారు. ఉన్నాతాధికారులు పెద్ద కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తు కోట్లరూపాయల అవినీతికి తెరలేపారని వారు మండిపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఐ ఆర్టీ టెండర్లను సుమారు రూ.30 కోట్ల రూపాయల వరకు టెండర్లను పిలిచేవారని పేర్కొన్నారు. ఇలాంటి టెండర్లలో అధికారులు పెద్ద కాంట్రాకర్లతో కుమ్మకై కొంత మంది కోసం అని 150 టెండర్స్ బదులుగా కేవలం 30 టెండర్లను మాత్రమే పిలువడం ఎంత వరకు సమంజసం అన్నారు. చిన్నకాంట్రాక్టర్లకు బదులు పెద్ద కాంట్రాక్టర్లకు అనుకూలంగా కొందరు అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి టెండర్లను గతంలో అధికారులు వార్డు ప్రకారం పిలిచేవారన్నారు. 30 టెండర్లను పిలువడంతో సుమారు రూ. 4 కోట్లు మేరకు అధికారుల చేతులు మారాయని కాంట్రాక్టర్ల ఆరోపిస్తున్నారు. ఇలాంటి అవకతవకలను అరికట్టి రూ. 4కోట్లను ఆదాచేయాలని కోరుతున్నారు. టెండర్లను పాతపద్ధతి ద్వారనే పిలువాలని కోరుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, కమీషనర్ స్పందించి ఇలాంటి టెండర్లను వార్డుల ప్రకారం పిలిచి అవకతవకలు జరుగకుండా చూడాలని వారు కోరుతున్నారు.



తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా...
జనరల్
NEWS
12 మంగళవారం నవంబర్

# శివాలయం రాజగోపురానికి ముఖ ద్వారం చేయిస్తా - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**తెలంగాణ వీణ, మల్కాజిగిరి..**

నేరేడ్మెట్ లోని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథ్ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా రెండవ సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్తీక మాసం శివునికి ఎంతో ప్రీతికరమైనది ప్రతి ఒక్కరు ఈ మాసంలో భక్తి శ్రద్ధలతో ఆ పరమేశ్వరుని పూజించాలని ఆ పరమేశుని యొక్క ఆశీస్సులు మా నియోజకవర్గ ప్రజలపై ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈ యొక్కఆలయం నిర్మించి దాదాపు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇక్కడ ఉన్నటువంటి ఆలయ కమిటీ సభ్యులు ఒక గొప్ప నిర్ణయం తీసుకొని రాజగోపురాని నిర్మించడం జరిగింది ఈ సందర్భంగా నా వంతు సహాయంగా ఈ యొక్క రాజగోపురానికి ముఖ ద్వారం చేయిస్తానని భక్తుల హర్షద్వానాల మధ్య చెప్పడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాల శాల్వాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, గంగాధర కృష్ణ, పి ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి లో కనిపించని అధికారులు

## - డిప్యూటీ కమీషనర్ ను నిలదీత

## - మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి.**

మల్కాజిగిరి జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తారు. ప్రజలు తమ సమస్యలను వినతి పత్రం రూపంలో డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తారు. అయితే సోమవారం ఉదయం ప్రజావాణి లో అధికారులు పాల్గొనక పోవడాన్ని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ తీవ్రంగా ఖండించారు. ఉదయం 11 గంటలకు పలువురు కాలనీ వాసులతో సమస్యల పై చర్చించడానికి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం లో ప్రజావాణి ఛాంబర్ లో వెళ్లగా అక్కడ ఇంజనీరింగ్, శానిటైజేషన్,టౌన్ ప్లానింగ్ అధికారులు ఎవరు లేకపోవడం తో డిప్యూటీ కమీషనర్ ను నిలదీశారు. కార్పొరేటర్ నిలదీయడంతో డిప్యూటీ కమీషనర్ రాజు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పిలిపించిన, డి. ఈ మహేష్ రాకపోవడం గమనార్హం కార్పొరేటర్ శ్రావణ్ ఆరోపించారు గత ప్రజా వాణి లో పార్కులా పరిరక్షణ, కాలనీ లేఔట్ ల తయారీ, డబల్ ప్రాపర్టీ నెంబర్ తీసివేత, నాలా ల నిర్మాణం పై ఫిర్యాదులు ఇచ్చినప్పటికి ఎందుకు చెర్యలు తీసుకోలేదని కార్పొరేటర్ శ్రవణ్ డిప్యూటీ కమిషన్ రాజును ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ లో చైన్ మెన్ ల రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. అక్రమ నిర్మాణాల తో సిబ్బంది కూముక్కు అవడం వల్లే నాలాలు ప్రభుత్వ స్థలాలు కబ్జా కు గురవుతున్నాయి అని అన్నారు. మెయిన్ రోడ్ల పైన ఆక్సిడెంట్లు కాకుండా రాంబ్లోర్ స్ట్రిప్ ఎందుకు వెయ్యట్లేదని అన్నారు. ప్రజా సమస్యలపై చిత్త శుద్ధి తో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.




# కుల గణనకు సహకరించండి

## కార్పొరేటర్... దొడ్ల వెంకటేష్ గౌడ్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి..**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ల ఆదేశాలమేరకు, తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న, కులగణన సమగ్ర కుటుంబ సర్వే, కార్యక్రమాన్ని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందవనంలో, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులతో కలిసి ప్రారంభించి, మొదటగా కార్పొరేటర్ వివరాలు నమోదు చేస్తూ, దరఖాస్తు నింపడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, కులగణన సర్వేలో భాగంగా, ప్రతీ కుటుంబం నుండి సమగ్ర కుటుంబ సమాచారాన్ని సేకరించి, ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది కాబట్టి, ప్రజలందరూ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా, మొబైల్ నెంబర్ లతో పాటు స్థిరాస్తి, భూమి, వాహనాల వివరాలు మరియు తీసుకున్న రుణాలు మొదలగు అన్ని వివరాలు సేకరించి, ప్రభుత్వానికి ఇస్తారు కాబట్టి, భవిషత్తులో ప్రభుత్వ పథకాలు లబ్ది పొందే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, ఫారూఖ్, ఖలీమ్, శివ, నరసింహులు, ఎఇ నిఖిల్, సి.ఒ ముస్తఫా, ఆర్.పి లు, ఎన్యుమరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.



## లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా

# కార్తీక వనభోజన మహోత్సవం

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**

లాలాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవాలు సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ కార్తీక మాస విశిష్టత తెలిపారు. సంఘం అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. 250 ఆర్యవైశ్య కుటుంబాలు ఈ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆడుతూ పాడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షుడు నేతి రాములు గుప్త, అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివ రావు గుప్త, కోశాధికారి యెనిశెట్టి భాస్కర్ గుప్త, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతుంది - గోపాల్ గౌడ్ పోతగాని

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ పరిధిలో 100 సాధారణ సభ్యత్వాలు నమోదు పూర్తి చేసిన నాయకులు సభ్యత్వ నమోదు జిల్లా సభ్యులు, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ,క్రియాశీలక సభ్యత్వ నమోదు డివిజన్ ఇంచార్జ్ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న హన్మంత్ బిరాధర్, చంద్రమౌళి, గంధమళ్ళ గోపి,వినోద్ జాదవ్, ఓరుగంటి వెంకటేష్ . ఈ క్రియాశీలక సభ్యత్వం ద్వారా రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల వేళ గాని, పార్టీ సంస్థాగత పరమైన విషయాలలో మరియు పార్టీ బలోపేతానికి ఏంతో తోడ్పడుతాయి అని పార్టీనీ మరింత స్థాయికి తీసుకువెళ్లేదానికి ఉపయోగపడుతుంది అని ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు జిల్లా సభ్యులు, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ తెలిపారు.










తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
12 మంగళవారం నవంబర్ 2024



# బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య

**బాసర, నవంబర్ 11(తెలంగాణ వీణ):**

నిర్మల్ జిల్లాలోని బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం...నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన స్వాతి పీయూసీ సెకండియర్ చదువుతుంది. ఈ క్రమంలో తన హాస్టల్ గదిలోకి వెళ్లిన స్వాతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోసుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే స్వాతి ఎందుకు ఆత్మహత్యకు పాల్పడిందన్న విషయం ఇంకా తెలియరాలేదు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# యమున నదిలో కలుస్తున్న వ్యర్థాలు

## స్నానాలకు దిగిన వారికి వ్యాధులు ప్రబలే అవకాశం - హెచ్చరిస్తున్న నిపుణులు

**న్యూఢిల్లీ,నవంబర్ 11 (తెలంగాణ వీణ):**

యమున నదిలో మునిగితే పుణ్యం రావడం దేవుడెరుగు.. రోగాల బారీన పడే అవకాశం ఉందని నిపుణలు హెచ్చరిస్తున్నారు. ఈ నీటిని చూస్తే హిమనీనాదాల్లోని గడ్డ కంటిన మంచుపలకాలు గుర్తుకువస్తున్నాయా లేదా ఏదైనా భారీ సినిమా కోసం వేసిన స్పెషల్ ఎఫెక్ట్‌లా కనిపిస్తోందా. అయితే మీరు పొరపడినట్లే. నీలి నింగిలో కదలాడుతున్న తెల్లటి మేఘాలు కావు ఇవి. హిమగిరుల్లో కరుగుతున్న మంచుకాదు ఇది. యమునా తీరానా నల్లటి నీటిలో తెల్లగా తేలియాడుతున్న విషపు నురుగులు ఇవి. నమ్మశక్యం కాకున్నా ఇది నిజం. యమునా నదీలో ప్రవహిస్తున్న అత్యంత విషపు నురుగులు ఇవి. పుణ్యనదుల్లో ఒకటైన యమునా జలాలు అత్యంత కలుషితంగా మారాయనడానికి ప్రత్యేక సాక్ష్యాలు ఇవి. పరిశ్రమల నుంచి విడుదలైన వ్యర్థాలు నదిలో కలుస్తుండటంతో విషపు నురుగులు తేలియాడుతున్నాయి. 90 శాతం వ్యర్థ జలాలు, 58 శాతం వ్యర్థాలు యమునా నదిలో కలుస్తున్నాయి. శుద్ధీ చేయని మురుగు నీటిని కూడా యమునలోకే వదిలేస్తున్నారు. మురుగు నీటిలో పాస్ఫేట్, ఆమ్లాలు ఉంటాయి. ఇవే విషపూరిత నురుగుగా ఏర్పడటానికి కారణమవుతుంది. ఈ కారణంగానే కొన్ని రోజులుగా యమునా నదిలో భారీగా నురుగులు వస్తున్నాయి. యమునా నదికి పురాణాల్లోనూ ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఇది హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ గుండా ప్రవహిస్తూ ప్రయాగ వద్ద గంగా నదిలో కలుస్తుంది. గంగా నదికి ఎలాంటి పవిత్రత ఉందో అంతే పవిత్రత, పవనత యమునకు వచ్చాయి. అందుకే గంగా తర్వాత యమునానను పలుకుతారు. అలాంటి పుణ్యనది ఇప్పుడు కాలుష్యానికి అడ్డాగా మారింది. ఒకప్పుడు యమునాలో మునిగితే పుణ్యం వచ్చేది. కానీ ఆ పుణ్యం కోసం మయునాలో మునిగిన వారు అనారోగ్యం పాలవుతున్నారు. ఇప్పటికే వాయు కాలుష్యంతో కకావికలమైన ఢిల్లీవాసులను ఇప్పుడు నీటి కాలుష్యం భయపెడుతోంది. దేశ రాజధాని గుండా ప్రవహించే



మయునా నది కాలుష్య కాసారమవుతూ విషాన్ని విరజిమ్ముతోంది. నదిలో కలిసిన రసాయనాల నురుగులుగా తేలుతున్నాయి. నదిలోని నీరు కూడా కనిపించనంత మందంగా రసాయనాల నురుగులు అలుముకున్నాయి. నది మొత్తాన్ని ఆక్రమించేశాయి. ఫ్యాక్టరీల నుంచి మురుగు నీరు, వ్యర్థాలను వదులుతుండటంతో యమునా నదిలో విషపూరితమైన తెల్లటి నురగ ప్రవహిస్తోంది. ఇక కార్తీక మాసం సందర్భంగా ఉత్తర భారతంలో నిర్వహించే ఛత్ పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పూజల్లో భాగంగా గంగా, యమునా నదుల్లో పుణ్య స్నానాలను ఆచరించి సూర్యభగవానుడికి పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహిస్తారు.

# కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేందుకు కుట్రలు

## నేతన్నలను అప్పులు చేసిన కాంగ్రెస్ : కేటీఆర్

**హైదరాబాద్,నవంబర్ 11(తెలంగాణ వీణ):**

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నేతన్న కడుపు కొడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బతుకమ్మ చీరులతో నేతన్నలకు కేసీఆర్ ఉపాధి కల్పించారని చెప్పారు. ఆ బతుకమ్మ చీరలపై కాంగ్రెసోళ్లకు విపరీతమైన కక్ష అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి నేతన్నల మగ్గాలను మళ్లీ ఆపిందని, వారిని అప్పులపాలు చేసిందన్నారు. వారికి మళ్లీ ఉరితాడునిచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రలా అంటూ గోరటి వెంకన్న పాడిన సాలెల మగ్గం సడుగులిరిగినయ్ అనే పాట కాంగ్రెస్ పాలనలో మళ్లీ యాదికొస్తున్నదని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# శివనామస్మరణతో శ్రీశైల మహాక్షేత్రం

**అమరావతి, నవంబర్ 11 (తెలంగాణ వీణ):**

శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి. కార్తీక మాస శోభను సంతరించుకున్న శ్రీశైల మహాక్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది. వరుసగా వారాంతపు సెలవులు కలిసి రావడంతో కుటుంబసమేతంగా క్షేత్రానికి చేరుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులు తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించుకుని. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంగాధర మండపం, ఉత్తర మాడవీధి వద్ద దీపాలు వెలిగించుకొని పూజలు చేసుకొన్నారు. అనంతరం భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు బారులుదీరుతూ ఉచిత దర్శనానికి రెండు గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి గంట సమయం పడుతున్నట్లు పీఆర్వో శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ మాడవీధిలో సాయత్రం కళాకారులు చేసిన సంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి. శని, ఆదివారాల్లో క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు కుటుంబ సభ్యులతో బస చేసేందుకు సదుపాయాలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేవస్థాన వసతి గృహాలతో పాటు నిత్యాన్నదాన సత్రాల్లో అద్దె గదులు, డార్మెటరీలు లభించక పోవడంతో ఉద్యానవనాలు, ఫుట్‌పాత్‌లపై నిద్రించడం కష్టంగా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక పర్వ దినాల్లో సామాన్య భక్తులు కూడ బస చేసేందుకు వీలుగా ప్రత్యేక వసతి సదుపాయాలను కల్పించాలని యాత్రికులు కోరుతున్నారు.



# నాచారం డివిజన్ లో కుల గణన సర్వే..

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ పరిధిలో కుల గణన సర్వే ప్రారంభం అయింది..కొన్ని రోజుల నుండి వెళ్లి ఇంటింటికి స్టిక్కర్లు అతికించే ప్రక్రియ పూర్తి చేశారు.సర్వేలో భాగంగా ఇవాళ్ళ నాచారం లో పలు కాలనీలలో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు ఇబ్బందులు పడ్డారు. అసలు మీకు వివరాలు ఎందుకు ఇవ్వాలని ఎదురు ప్రశ్నలు వేస్తున్నారని ఎన్యుమరేటర్లు వాపోతున్నారు..మరి కొద్ది మంది సర్వే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్యుమరేటర్లు శివ కుమార్,మహేష్ టీమ్ కలిసి సర్వే చేశారు.ఒక్క కుటుంబ సర్వే చేయటానికి సుమారు 45 నిమిషాలు పడుతుందని అన్నారు.మైనారిటీ వారు కులం గురించి పూర్తి సమాచారం చెప్పడం లేదని అన్నారు.



# మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు

## అయినకాడికి అమ్ముకుంటున్న వైనం- సిసిఐ తీరుతో మండిపడుతున్న పత్తిరైతులు

**గుంటూరు,నవంబర్11(తెలంగాణ వీణ):**

మొక్కుబడిగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి భారీగా ఆంక్షలు విధించడంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ తీరుపై రైతులు, రైతు సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పత్తి క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధర ప్రకటించినా రూ.5,500 దాటి కొనడం లేదు. ఈ ఏడాది ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ పెట్టుబడి అయిందని చెప్పారు. ఎకరాకు కనీసం 15 క్వింటాళ్ల దిగుబడి వస్తే కొంతవరకు కోలుకుంటామని, ఇటీవల కురిసిన అధిక వర్షాలకు బాగా నష్టం వాటిల్లిందని తెలిపారు. తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉంటేనే సిసిఐ కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేస్తున్నారని, 12 శాతం దాటితే వెనక్కి పంపిస్తున్నారని రైతులు చెప్తున్నారు. ఎ÷-లాస్టిక్ గోతాల్లో కాకుండా లూజుగా పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆంక్షలు విధిస్తున్నారు. తేమ శాతం 18 శాతం ఉన్నా కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. సిసిఐ నిబంధనలు కఠినంగా ఉన్నాయని, వాటిని వెంటనే సడలించాలని ఎపి రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజరుకుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 80 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. వాటిలో కేవలం 12 జిన్నింగ్ మిల్లుల్లోనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలకు వచ్చిన వారికి ఆంక్షలు తీవ్ర ఆటకంగా మారాయి. సిసిఐ ఆంక్షలను సాకుగా చూపి దళారులు పెద్ద ఎత్తున రంగప్రవేశం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వాతావరణంలో మార్పులతో పత్తి నాణ్యత తగ్గిందంటున్నారు. ప్రధానంగా తేమ శాతం 12 శాతం మించరాదని సిసిఐ నిబంధన విధించింది. ప్రస్తుతం 18 నుంచి 20 శాతం వరకు తేమ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. దీంతో, రైతులు పత్తిని ఆరబెట్టుకుని ఇళ్లలో నిల్వ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. ఆరబెట్టుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి స్థలం లేక పొలం నుంచి ఇంటికి తీసుకొచ్చిన వెంటనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మద్దతు ధరకు కొనేనాధుడు కరువయ్యాడు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 4.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయాల్సి ఉండగా, ఈ ఏడాది విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గుంటూరు జిల్లాలో 53,500, పల్నాడు జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. మొత్తంగా దాదాపు 50 శాతం విస్తీర్ణంలో సాగు తగ్గినా ధర పెరగడం లేదు. ఎకరాకు సగటున 15 క్వింటాళ్లు ఉత్పత్తి వస్తుందని ఆశించినా ఈ ఏడాది పది క్వింటాళ్లు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. పెరిగిన ఖర్చులు, తగ్గిన దిగుబడులతో క్వింటాలుకు రూ.10 వేలు ధర ఉంటే తప్ప గిట్టుబాటు కాదని పెదకూరపాడు రైతు ఎం.రామారావు తెలిపారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రద్యోంపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

Lion Satyanarayana
Email : infocheckintours@gmail.com
చెక్ ఇన్ ఎయిర్ ట్రావెల్స్
ALL DOMESTIC & INTERNATIONAL AIR TICKETS
★ TOUR PACKAGES ★ MONEY TRANSFER
★ FOREX ★ PASSPORT&VISA
Check-In
AIR TRAVELS
eMail.checkinairtravel@gmail.com, www.checkinairtravels.com
Add: GLOBE ARCADE, FLAT NO-101-B, OPP. ECIL BUSSTAND
ECIL MAIN ROAD, HYDERABAD -62
7569615757, 9618391333, 040 40203141





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# క్రీడలు



# రోహిత్ గైర్హాజరైతే పేసర్ జస్ప్రీత్ బుమ్రానే సారథి

## టీమిండియా

## కోచ్ గౌతం గంభీర్



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాను ఎదుర్కోనుంది టీమిండియా. త్వరలో ఆరంభమవనున్న ఈ సిరీస్‌కు ముందు భారత్‌కు కొత్త తలనొప్పి వచ్చి పడింది. అసలే న్యూజిలాండ్ చేతుల్లో సిరీస్ ఓటమితో తీవ్ర విమర్శలపాలవుతుండటంతో కంగారూలపై గెలిచి తీరాల్సిన పరిస్థితి. అయితే ఆ సిరీస్‌లోని తొలి టెస్ట్‌కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండటం అనుమానంగా మారింది. భార్య రితిక త్వరలో మరో బిడ్డకు జన్మను ఇవ్వనుండటంతో ఈ మ్యాచ్‌కు దూరంగా ఉండాలని హిట్‌మ్యాన్ భావిస్తున్నాడట. దీంతో అతడు ఆడకపోతే రీప్లేస్‌మెంట్‌గా ఎవర్ని తీసుకోవాలనేది ఇప్పుడు టీమ్ మేనేజ్‌మెంట్‌కు అర్థం కావడం లేదు. అదే టైమ్‌లో జట్టు సారథ్య పగ్గాలు ఎవరికి ఇవ్వాలనేది కూడా అంతు పట్టడం లేదు. ఈ విషయంపై హెడ్ కోచ్ గౌతం గంభీర్ రియాక్ట్ అయ్యాడు. పెర్త్ టెస్ట్‌కు రోహిత్ గనుక దూరమైతే అతడి స్థానంలో కేఎల్ రాహుల్ లేదా అభిమన్యు ఈశ్వరన్‌ను తీసుకుంటామని గంభీర్ తెలిపాడు. ఆసీస్ టూర్‌కు ముందు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతడు కీలక వ్యాఖ్యలు చేశాడు. న్యూజిలాండ్ సిరీస్ ఓటమి, రోహిత్-కోహ్లీ ఫ్యూచర్.. ఇలా చాలా విషయాలపై స్పందించాడు. ఆసీస్ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఒకవేళ రోహిత్ గైర్హాజరైతే పేసర్ జస్ప్రీత్ బుమ్రా సారథిగా వ్యవహరిస్తాడని క్లారిటీ ఇచ్చాడు. టెస్ట్ టీమ్‌కు బుమ్రా వైస్ కెప్టెన్‌గా ఉన్నాడని.. కాబట్టి హిట్‌మ్యాన్ లేకపోతే అతడే జట్టును ముందుండి నడిపిస్తాడని, అంతా చూసుకుంటాడని స్పష్టం చేశాడు. పెర్త్ టెస్ట్‌లో రోహిత్ ఆడతాడా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదన్నాడు గంభీర్. అతడు అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నామని చెప్పాడు. సిరీస్ మొదలయ్యే సమయానికి అన్ని విషయాలు సెట్ అవుతాయని భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. కివీస్ సిరీస్‌లో ఓటమి తమను బాధించిందన్నాడు గంభీర్. తిరిగి గాడిన పడతామని.. బౌన్స్ బ్యాక్ అవుతామని విశ్వాసం వ్యక్తం చేశాడు. రోహిత్, విరాట్ ఫామ్ గురించి తాను టెన్షన్ పడట్లేదన్నాడు. వాళ్లు చాలా గట్టోళ్లని.. కెరీర్‌లో ఎంతో సాధించారన్నాడు. ఇద్దరూ ఎంతో ఆకలితో ఉన్నారని.. పరుగులు చేయాలి, గెలవాలనే కసి, తపన ఇంకా తగ్గలేదన్నాడు గౌతీ.

# అక్షర్ పటేల్ రనౌటవ్వడం మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్

సౌతాఫ్రికాతో రెండో టీ20లో టీమిండియా ఓటమిపాలైంది. ఓటమి తప్పదనుకున్న ఈ మ్యాచ్‌లో విజయవకాశాలు సృష్టించుకున్న భారత్.. చివర్లో తడబడి పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆదివారం ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 3 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ రనౌటవ్వడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆదిలోనే టాప్-3 బ్యాటర్ల వికెట్లు కోల్పోయింది. గత మ్యాచ్ సెంచరీ హీరో సంజూ శాంసన్ డకౌటవ్వగా.. అభిషేక్ శర్మ(4), సూర్యకుమార్ యాదవ్(4) తీవ్రంగా నిరాశపరిచారు. ఈ పరిస్థితుల్లో తిలక్ వర్మ, అక్షర్ పటేల్ ఆచితూచి ఆడుతూ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ డేవిడ్ మిల్లర్ స్టన్నింగ్ క్యాచ్‌కు తిలక్ వర్మ(20 బంతుల్లో 20) వెనుదిరగ్గా.. హార్దిక్ పాండ్యాతో కలిసి అక్షర్ పటేల్ ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. సాధికారికంగా బ్యాటింగ్ చేసిన అక్షర్ పటేల్.. నాలుగు ఫోర్లతో 21 బంతుల్లో 27 పరుగులతో జోరు కనబర్చాడు. క్రీజులో సెట్ అయ్యాడని అంతా అనుకున్న తరుణంలో అక్షర్ పటేల్‌ను దురదృష్టం వెంటాడింది. విచిత్రకర రీతిలో రనౌటయ్యాడు. హార్దిక్ పాండ్యా ఆడిన స్ట్రైట్ షాట్‌కు నాన్ స్ట్రైకర్‌గా ఉన్న అక్షర్ పటేల్ రనౌటయ్యాడు. బంతి బౌలర్‌ను తాకి వికెట్లను తాకడం.. అక్షర్ క్రీజు బయట ఉండటంతో పెవిలియన్ చేరాల్సి వచ్చింది. ఈ రనౌట్ మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఇదే భారత ఓటమికి ప్రధాన కారణమైంది. ఒకవేళ అక్షర్ పటేల్ ఆఖరి వరకు బ్యాటింగ్ కొనసాగించి ఉంటే భారత్ మరిన్ని పరుగులు చేసేంది. 140-150 పరుగులు చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది. చివర్లో హార్దిక్ పాండ్యా అతివిశ్వాసంతో బంతులను వృథా చేయడంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 124 పరుగులే చేసింది. అనంతరం సౌతాఫ్రికాను స్పిన్నర్లు కట్టడి చేసినా పేసర్లు చేతులెత్తయడంతో ఆ జట్టు 19 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేధించింది. ఇరు జట్ల మధ్య మూడో టీ20 బుధవారం జరగనుంది.





# రిషభ్ పంత్‌ను టార్గెట్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్



ఐపీఎల్ 2025 మెగా వేలం కోసం చెన్నై సూపర్ కింగ్స్ అన్ని విధాల సిద్ధమవుతోంది. వేలంలో అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది. ఇప్పటికే జట్టుకు కావాల్సిన ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసుకున్న సీఎస్కే.. వేలంలో ఎవరెవరిని? టార్గెట్ చేయాలి? వారి బ్యాకప్ ప్లేయర్లు ఎవరా? అనే అంశంపై తీవ్రంగా కసరత్తు చేస్తోంది. దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని అనామక ప్లేయర్‌గా రూ. 4 కోట్లకే సీఎస్కే రిటైన్ చేసుకుంది. కానీ అతను ఫుల్ టైమ్ వికెట్ కీపర్‌గా రాణించగలడా? అనేదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.మోకాలి నొప్పితో పాటు ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్న ధోనీ.. బ్యాటింగ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే కొనసాగుతాడని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ధోనీ పూర్తి స్థాయి కీపర్‌గా రాణించినా.. తదుపరి సీజన్ ఆడటం సందేహంగా మారింది. ఈ క్రమంలోనే సీఎస్కేకు ఓ ప్రొఫెషనల్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అవసరం ఏర్పడింది. వేలంలో స్పెషలిస్ట్ వికెట్ కీపర్‌ను కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్ రిషభ్ పంత్‌ను టార్గెట్ చేసిందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కానీ రిషభ్ పంత్ సీఎస్కేకు దక్కపోవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో పంత్ రూ. 25 కోట్ల నుంచి 30 కోట్లకు పైగానే పలికే ఛాన్స్ ఉంది. కానీ అంత డబ్బు చెల్లించే పరిస్థితి చెన్నై సూపర్ కింగ్స్‌కు లేదు. ప్రస్తుతం ఆ జట్టు పర్స్ మనీలో రూ. 55 కోట్లు మాత్రమే ఉన్నాయి. ధోనీతో సహా ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న సీఎస్కే రూ. 65 కోట్లు ఖర్చు చేసింది. రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజాలను రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకున్న సీఎస్కే.. మతీష పతీరణ రూ. 13 కోట్లు, శివమ్ దూబేను రూ. 12 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఐపీఎల్ 2025 మెగా వేలం కోసం ప్రతీ జట్టు పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచిన విషయం తెలిసిందే. సీఎస్కే దగ్గర ఉన్న రూ. 55 కోట్లలో పంత్ కోసం రూ. 25 నుంచి 30 కోట్లు ఖర్చు పెట్టలేదు. అత్యధిక పర్స్ వాల్యూ రూ. 110 కోట్లు కలిగిన పంజాబ్ కింగ్స్ రిషభ్ పంత్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉంది. మరో వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కోసం కూడా ఫ్రాంచైజీలు ఎగబడనున్నాయి. అతన్ని ఆర్సీబీ కొనుగోలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దాంతో సీఎస్కే ముందు ఉన్న ఆప్షన్స్ ఇషాన్ కిషన్, జితేష్ శర్మ మాత్రమే. ఇషాన్ కిషన్ కూడా భారీ ధర పలక వచ్చు. రూ. 15 కోట్ల లోపు లభిస్తే అతన్ని సీఎస్కే కొనుగోలు చేసే అవకాశం ఉంది. లేదంటే చెన్నైకి జితేష్ శర్మ దిక్కవుతాడు. అతను రూ. 5 నుంచి 10 కోట్ల లోపు దక్కవచ్చు. అతన్ని కూడా కొనుగోలు చేయకపోతే.. సీఎస్కే అనామక వికెట్ కీపర్లను తీసుకోవాల్సి ఉంటుంది.

# కేఎల్ రాహుల్‌కు రూ.20 కోట్లు!



ఐపీఎల్ 2025 మెగా వేలం మరికొన్ని రోజుల్లో జరగనుంది. నవంబర్ 24, 25వ తేదీల్లో సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరగనుంది. మెగా వేలంకు ముందు తమ కెప్టెన్ కేఎల్ రాహుల్‌ను లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) ఫ్రాంచైజీ విడిచి పెట్టిన విషయం తెలిసిందే. అట్టిపెట్టుకోవాలని ఎల్ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గోయెంకా చూసినా.. అందుకు రాహుల్ ఒప్పుకోలేదట. ఏదేమైనా మెగా వేలంలో రాహుల్ తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. అభిమానుల కోసం తాజాగా బెంగళూరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మాక్ వేలం నిర్వహించింది. ఈ వేలంలో చాలా మంది ఫాన్స్ పాల్గొన్నారు. అభిమానులు లోకేష్ రాహుల్ తన సొంత గూటికి చేరాలని కోరుకున్నారు. రాహుల్‌ను సొంతం చేసుకోవడానికి రూ.20 కోట్లు వెచ్చిందేందుకు అభిమానులు సిద్ధమయ్యారు. మరికొంతమంది ఫ్యాన్స్ యువ వికెట్ కీపర్ రిషబ్ పంత్ కోసం పోటీ పడ్డారు. పంత్ కోసం భారీగా వెచ్చించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది. గతంలో లోకేష్ రాహుల్ ఆర్సీబీకి ఆడిన విషయం తెలిసిందే. ఆర్సీబీ యాజమాన్యం కూడా ఐపీఎల్ 2025 వేలంలో రాహుల్‌ను తీసుకునేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అతడిని సొంతం చేసుకునేందుకు భారీ మొత్తం వెచ్చించనున్నట్లు సమాచారం. రాహుల్‌ను తీసుకుని జట్టు పగ్గాలు అప్పగించాలనే ప్రణాళికతో ఆర్సీబీ ఉందట. ఆర్సీబీ పర్స్‌లో ప్రస్తుతం రూ.83 కోట్లు ఉన్నాయి. విరాట్ కోహ్లీ, యశ్ దయాల్, రజత్ పాటీదార్‌ను మాత్రం రిటైన్ చేసుకున్నా విషయం తెలిసిందే.

# పలువురు విదేశీ ప్లేయర్లకు భారీ డిమాండ్

ఐపీఎల్ మెగా వేలానికి ముహూర్తం ఖరారైంది. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా నవంబర్ 24, 25వ తేదీల్లో మెగా ఆక్షన్‌ను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మెగా వేలంలో ఏఏ ఆటగాళ్లను సొంతం చేసుకోవాలని ఫ్రాంచైజీలు కసరత్తులు మొదలుపెట్టాయి. టీమిండియా స్టార్ క్రికెటర్లు రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లపై పలు ఫ్రాంచైజీలు కన్నేశాయి. వాళ్ల కోసం రూ.కోట్లు వెచ్చించడానికి సిద్ధమయ్యాయి. అయితే భారత స్టార్ ప్లేయర్లతో పాటు కొందరు విదేశీ ప్లేయర్లపై భారీ డిమాండ్ నెలకొంది. మెగా వేలంలో వాళ్లపై కాసుల వర్షం కురిసే అవకాశం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మినహా మిగిలిన ఫ్రాంచైజీలకి స్టార్ విదేశీ ఆటగాళ్లు అత్యావశక్యంగా మారింది. ఇంగ్లండ్ వైట్ బాల్ టీమ్ కెప్టెన్ జోస్ బట్లర్ 2016 నుంచి ఐపీఎల్ ఆడుతున్నాడు. 2022 సీజన్‌లో 863 పరుగులతో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. అయితే ఆ తర్వాత సీజన్ నుంచి క్రమంగా బట్లర్ పరుగుల ప్రవాహం తీవ్రత తగ్గింది. ఈ నేపథ్యంలో 34 ఏళ్ల బట్లర్‌ను రాజస్థాన్ రాయల్స్ వదులుకుంది. తన విధ్వంసంతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చే సత్తా ఉన్న బట్లర్‌కు వేలంలో భారీ డిమాండ్ నెలకొంది. వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో బట్లర్ దూకుడైన బ్యాటింగ్‌తో మరింత ఆకర్షణగా నిలిచాడు.ఇంగ్లండ్ ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ 2023 నుంచి ఐపీఎల్ ఆడుతున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున అరంగేట్రం చేసిన అతను గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. అయితే కేకేఆర్ తరపున ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై ఊచకోతకు దిగాడు. గత సీజన్‌లో 39.55 సగటు, 182.01 స్ట్రైకరేటుతో 435 పరుగులు చేశాడు. అయినా సాల్ట్‌ను కేకేఆర్ వదులుకుంది. వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఇటీవల ఫిలిప్ సాల్ట్ శతకంతో కదంతొక్కాడు.2023 వన్డే ప్రపంచకప్‌లో అందరి దృష్టి ఆకర్షించిన దక్షిణాఫ్రికా యువ ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కొయెట్జీని ముంబై ఇండియన్స్ రూ.5 కోట్లకు సొంతం చేసుకుంది. కానీ అత అరంగేట్ర సీజన్ ఐపీఎల్-2024లో కొయెట్జీ అంచనాలను అందుకోలేకపోయాడు. 10 మ్యాచ్‌ల్లో 13 వికెట్లే తీశాడు. 10కి పైగా ఎకానమీతో పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో ముంబై అతన్ని రిలీజ్ చేసింది. అయితే కొయెట్జీ ఇటీవల ఎంతో మెరుగయ్యాడు. బంతితో పాటు బ్యాటుతోనూ సత్తాచాటుతున్నాడు. ఆస్ట్రేలియా స్టార్క్ బౌలర్ మరోసారి రికార్డు ధర పలికే అవకాశం ఉంది. గత మినీ వేలంలో స్టార్క్ రూ.24.75 కోట్లతో రికార్డు ధర పలికిన సంగతి తెలిసిందే. అతన్ని డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ సొంతం చేసుకుంది. తొమ్మిదేళ్ల తర్వాత గత సీజన్‌లో ఐపీఎల్‌లో రీఎంట్రీ ఇచ్చిన స్టార్క్ కీలక మ్యాచ్‌ల్లో తానెంతటి విలువైన ప్లేయరో నిరూపించాడు. సీజన్ ఆద్యంతం సత్తాచాటకపోయినా ప్లేఆఫ్స్, ఫైనల్స్‌లో నిప్పులు చెరిగాడు. అయితే కేకేఆర్ స్టార్క్‌ను వదిలేయడంతో.. మరోసారి స్టార్క్ కోసం ఫ్రాంచైజీలు పోటీపడటానికి సిద్ధమయ్యాయి. దక్షిణాఫ్రికా సంచలన బౌలర్ కగిసో రబాడ 2017లో ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్‌కు వచ్చిన తర్వాత రబాడ అద్భుత ప్రదర్శన చేశాడు. 2019లో 25 వికెట్లు పడగొట్టిన రబాడ 2020లో 30 వికెట్లతో పర్పుల్ క్యాప్ అందుకున్నాడు. అనంతరం పంజాబ్ కింగ్స్‌కు వెళ్లిన రబాడ క్రమంగా పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. అయితే ఇటీవల నిలకడైన ప్రదర్శన చేయనప్పటికీ రబాడకు వేలంలో భారీ ధర పలికే అవకాశాలు ఉన్నాయి.

## ప్లీజ్ నన్ను అలా పిలవకండి : కమల్

భారతీయ సినిమా చరిత్ర ఉన్నంత కాలం గర్వించదగ్గ కళాకారుడు 'కమల్ హాసన్'. సినిమా అనేది సాహిత్యం అయితే ఆయనను చరిత్ర స్టార్‌గానో, హీరోగానో కాదు గొప్ప కళాకారుడిగా గుర్తించుకుంటుంది. కేవలం వర్సటైల్ యాక్టింగ్‌తోనే కాకుండా సినీ రంగంలో అనేక ప్రయోగాలతో రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన స్థానం ఎవరెస్ట్. ఇటీవల 'కమల్ హాసన్' 70 ఏళ్ళలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయన తన జీవితంలో ఒక ఆసక్తికర నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని పాటించాలని తన అభిమానులని, ఆరాధకులని, మీడియాని అందరిని ఉద్దేశించి ఒక బహిరంగ విన్నపం చేశారు. ఆ విన్నపం ఏంటంటే.. కమల్ అభిమానులు ఆయనని ప్రేమగా "ఉలగనాయగన్" అని పిలుస్తారు. దాని అర్థం యూనివర్సల్ స్టార్. తెలుగులోనూ 'విశ్వనాయకుడు', 'లోకనాయకుడు' టైటిల్స్‌తో ఆయనని సంబోధిస్తారు. అయితే అలా పిలవడం కమల్‌కి ఇష్టం లేదని తెలిపారు.



## విజయ్ 'సాహిబా' ఆల్బమ్ ప్రోమో విడుదల

రౌడీ హీరో విజయ్ దేవరకొండ బాలీవుడ్‌లో ప్రైవేట్ ఆల్బమ్ చేస్తున్న విషయం తెలిసిందే. హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్ జాస్లీన్ రాయల్ విజయ్‌తో ఈ ఆల్బమ్ చేస్తుంది. 'సాహిబా' అంటూ ఈ ఆల్బమ్ రానుండగా.. ఇందులో విజయ్ సరసన రాధిక మోహన్ నటిస్తుంది. ఇప్పటికే రాధికా- జస్లీన్ రాయల్ కాంబినేషన్‌లో వచ్చిన 'నై జానా' సాంగ్ సూపర్ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. దీంతో ఈ సాంగ్ ఎలా ఉండబోతుందని ప్రేక్షకుల ఎదురుచూస్తున్నారు. ఈ ఆల్బమ్‌కి సంబంధించి ఇప్పటికే ఫస్ట్ లుక్‌లు విడుదల చేయగా.. ఆకట్టుకుంటున్నాయి. ఈ సాంగ్‌ను నవంబర్ 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా 'సాహిబా' ఆల్బమ్ నుంచి ప్రోమోను విడుదల చేసింది. ప్రోమో చూస్తుంటే ఇందులో విజయ్ ఫొటోగ్రాఫర్‌గా కనిపించబోతున్నాడు.





### నిజజీవితంలో తల్లి కావాలని ఉంది : సమంత

దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత సమంత తెరపై కనిపించింది. అది వెండి తెర మీదు కాదు బుల్లితెరపై. 'సిటడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో ఇటీవల ప్రేక్షకులను పలకరించింది సామ్. ఎంతోకాలంగా వెయిట్ చేస్తున్న ఈ సిరీస్ ఈ నెల ఏడో తేది నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. సిరీస్ సాధించిన సక్సెస్ పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఇదే వేదికపై ఆమె పలు అంశాల గురించి మాట్లాడారు. ఇక నాగ చైతన్యతో డైవర్స్ అయినా తర్వాత తన మాతృత్వం గురించి = మాట్లాడారు సమంత. ఇంతకీ ఆమె ఏమన్నారంటే.. ఇటీవల సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' సిరీస్ ప్రేక్షకులని ఆకట్టుకుంది. ఈ సిరీస్ లో ఆమె కశ్వీ మజ్ముందర్ తల్లిగా యాక్ట్ చేసింది. ఆ అమ్మాయి తెలివైందని, అద్భుతంగా హావభావాలు పలికించిందని కొనియాడారు సామ్. అయితే తనకు నిజజీవితంలో తల్లి కావాలనే కలలు ఉన్నాయి అని సామ్ తెలిపింది. ఆమె అమ్మగా ఉండటానికి ఇష్టపడతానని చెప్పారు. కానీ.. దీనికి ఆలస్యమైందని నేను అనుకోవట్లేదని ఆమె తెలిపారు. ప్రస్తుతం తాను జీవితంలో చాలా సంతోషంగా ఉన్నానని ఆమె పేర్కొంది. ఇక 'సిటడెల్: హనీ బన్నీ' కథ విషయానికొస్తే.. హనీ (సమంత)) నైనిటాల్‌లోని ఓ కాఫీ షాప్‌లో వర్క్ చేస్తుంటుంది. ఆమెకు నదియా అనే ఐదేళ్ల కూతురు ఉంటుంది. కెఫే కోసం సరకులు తీసుకురావడానికి మార్కెట్‌కు వెళ్లిన హనీని ఓ వ్యక్తి ఫాలో అవుతుంటాడు. అది గమనించి అక్కడి నుంచి తప్పించుకునే క్రమంలో హనీ దొరికిపోతుంది. ఏదోలా అక్కడి నుంచి తప్పించుకునితన కుమార్తెను తీసుకుని వేరే ఊరికి వెళ్లిపోతుంది. హనీ ఉన్న ప్రదేశం తెలుసుకుని కొందరు వ్యక్తులు అక్కడికి కూడా వస్తారు. మరోవైపు చనిపోయిందనుకున్న తన భార్య హనీ బతికే ఉందన్న విషయం విదేశాల్లో ఉన్న బన్నీ (వరుణ్ ధావన్)కి తెలుస్తుంది. దాంతో ఆమెను వెతుక్కుంటూ ఇండియాకు పయనమవుతాడు. అసలు హనీ వెంట పడుతున్న ఆ వ్యక్తులు ఎవరు? ఆమె గతం ఏంటి? భార్యను వెతుక్కుంటూ వచ్చిన బన్నీకి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చివరకు హనీని, తన బిడ్డ నదియాను బన్నీ కలిశాడా? ప్రైవేటు సీక్రెట్ ఏజెన్సీ నాయకుడు గురు (కేకే మేనన్) ఒకవైపు, 'సిటడెల్' టీమ్ మరోవైపు వెతుకుతున్న అర్మార్డ్ అనే వస్తువు ఏంటి? చివరకు అది ఎవరి వశమైంది అన్నది ఇతివృత్తం. సిటాడెల్ సిరీస్ ఆరు ఎపిసోడ్స్‌గా స్ట్రీమింగ్ అవుతోంది.

## యూట్యూబ్ ఛానళ్లపై అల్లు అర్జున్ ఫ్యాన్స్ దాడి

అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా రిలీజ్ దగ్గరపడుతున్న వేళలో సోషల్ మీడీయాలో హీట్ పెరిగిపోతుంది. ఒకవైపు మెగా వర్సెస్ అల్లు ఫ్యామిలీ అంటూ ఫ్యాన్స్ కొట్టుకుంటున్నారు. అయితే ఈ విషయంపై అల్లు అర్జున్ త్వరలోనే 'అన్‌స్టాపబుల్ సీజన్ 4' వేదికగా బాలయ్యతో క్లారిటీ ఇవ్వనున్నారు అని తెలుస్తోంది. ఇదిలా ఉండగా బన్నీ ఫ్యాన్స్ ఒక ప్రముఖ యూట్యూబ్ ఛానల్‌పై దాడి చేశారు. ఎందుకంటే.. సోమవారం హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఆఫీస్‌పై అల్లు అర్జున్ ఫ్యాన్స్ దాడి చేశారు. ఈ దాడిలో ఫర్నిచర్‌తో పాటు కంప్యూటర్లు ఇతర సామాగ్రి ధ్వంసం అయినట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ పై ఉద్దేశపూర్వకంగా నీచమైన థంబ్స్‌తో వీడియోలు పెడుతున్నారని అందుకే ఈ దాడి చేశామని ఫ్యాన్స్ ప్రకటించారు. ఒక వీడియోలో ఏకంగా చావు, బ్రతుకుల మధ్య కొట్టాడుతున్న అల్లు అర్జున్ అని థంబ్ పెట్టడంపై సీరియస్ అయ్యారు. అయితే వ్యక్తులపై ఎలాంటి భౌతిక దాడులు ఈ ఘటనలో చోటుచేసుకోలేదు. మళ్ళీ.. ఇలాంటి ఘటనలు రిపీట్ అయితే పరిస్థితి దారుణంగా ఉంటుందని ఫ్యాన్స్ హెచ్చరించారు.

## ఆ రెండు సినిమా మధ్య పోటీ

రామ్ చరణ్ గేమ్ ంజర్ టీజర్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గేమ్ చేంజర్ టీజర్‌ను ఫ్యాన్స్, యాంటీ ఫ్యాన్స్ అందరూ కూడా పోస్ట్ మార్టం చేసేసి.. చిన్న చిన్న డీటైలింగ్స్‌ను పట్టుకుని స్టోరీలను అల్లేస్తున్నారు. ఇక ట్రోలింగ్ బ్యాచ్ అయితే రెడీగానే ఉంటుందన్న సంగతి తెలిసిందే. చాలా రోజులకు ఓ కలర్ ఫుల్, గ్రాండియర్ సినిమాను చూడబోతోన్నట్టుగా అనిపిస్తోందని శంకర్ ఫ్యాన్స్ అయితే సంబరంగానే ఉన్నారు. ఇది ప్యూర్ శంకర్ మార్క్ చూపించే సినిమాగా రాబోతోందని టీజర్ చూస్తే తెలుస్తోంది. రామ్ చరణ్ గేమ్ చేంజర్ టీజర్ థీమ్‌ను సాయంత్రం (04:05) విడుదల చేస్తారట. అదే టైంకి పుష్ప 2 నుంచి అదిరిపోయే, అందరూ ఎదురుచూసే అప్డేట్ ఇస్తామని మైత్రీ ప్రకటించింది. ఇలా ఒకే టైంకి అటు గేమ్ చేంజర్, ఇటు పుష్ప 2 అప్డేట్లు రాబోతోన్నాయి. మరి ఈ అప్డేట్లతో సోషల్ మీడియా మొత్తం ఈ రెండు హ్యాష్ ట్యాగ్‌లే కనిపిస్తుంటాయి. అసలే ఇప్పటికే గేమ్ చేంజర్ టీజర్ రికార్డులు అంటూ మెగా ఫ్యాన్స్.. దేవర టీజర్, పుష్ప టీజర్‌ల రికార్డులను తెరపైకి తీసుకు వస్తున్నారు. సోషల్ మీడియాలో ఫ్యాన్ వార్‌లు ఎక్కువ అవుతున్న సంగతి తెలిసిందే. బన్నీ వర్సెస్ మెగా ఫ్యాన్స్ అన్నట్టుగా ఈ తరుణంలోనే మట్కా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో వరుణ్ తేజ్ మాటలతో అగ్గి రాజేశాడు. ఎక్కడి నుంచి వచ్చామో.. ఎలా వచ్చామో అన్నది మర్చిపోతే.. అసలు సాధించిన సక్సెస్ వృథా అని అన్నాడు. ఈ మాటలు బన్నీకి కౌంటర్ అని మెగా ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. దీంతో మరోసారి అల్లు వర్సెస్ మెగా అన్నట్టుగా నెట్టింట్లో వార్ మొదలైంది. ఇలా ఫ్యాన్ వార్ ఉన్న టైంలోనే మైత్రీ నుంచి పుష్ప ట్రైలర్ అప్డేట్, గేమ్ చేంజర్ నుంచి టీజర్ థీమ్ రాబోతోంది. ఈ రెండు సినిమాల ఫలితాల తరువాత ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. అసలే ఈ రెండు పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేసి బరిలోకి దిగుతున్న సంగతి తెలిసిందే.



## ఆలియాభట్‌తో నాగ్ అశ్విన్ బిగ్ ప్రాజెక్టు



యువ దర్శకుడు నాగ్ అశ్విన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దిగ్గజ దర్శకుడు శేఖర్ కమ్ముల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్‌ను ప్రారంభించి తొలి సినిమా ఎవడే సుబ్రమణ్యం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. నాని హీరోగా వచ్చిన ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రం అనంతరం కీర్తి సురేష్‌తో ఏకంగా మహానటి అంటూ సూపర్ హిట్ అందుకున్నాడు నాగ్. తర్వాత ప్రభాస్‌తో ఏకంగా కల్కి సినిమా తీసి బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా రూ.1200 కోట్ల వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ప్రభాస్ ప్రస్తుతం బిజీగా ఉండడం. కల్కి 2 పనులు ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో వేరే ప్రాజెక్ట్‌ను పట్టా లెక్కించే పనిలో పడ్డాడు నాగ్ అశ్విన్. నాగ్ ప్రస్తుతం ఒక లేడి ఓరియెంటెడ్ పాన్ ఇండియా స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఫిమేల్ లీడ్ రోల్‌లో బాలీవుడ్ నుంచి అలియా భట్‌ని నాగ్ తీసుకుబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అలియా భట్ ఫిమేల్ లీడ్ రోల్‌లో చేసిన హైవే, గంగుబాయి కతియావాడి, డియర్ జిందగి, జిగ్రా, రాజీ చిత్రాలు హిట్ అవ్వడంతో అలియానే ఈ పాత్రకు సెట్ అవ్వుతుందని నాగ్ అశ్విన్ భావిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించబోతున్నట్లు టాక్.

## సినీ కార్మికులకు శుభవార్త

### ఇళ్లు ఇప్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ

టాలీవుడ్ సినీ కార్మికులకు సంబంధించి తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి శుభవార్త చెప్పారు. అర్హులైన సినీ పరిశ్రమ కార్మికులకు హైదరాబాద్ చిత్రపురి కాలనీలో ఇళ్లు ఇప్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అదేవిధంగా చిన్న సినిమాలు తీసే వారికి థియేటర్లు ఇప్పించే బాధ్యత తనదని చెప్పారు. సోమవారం తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు సినిమాలు అంటే చాలా ఇష్టమని అన్నారు. మన రాష్ట్రంలో చాలా ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, డైరెక్టర్లు, నిర్మాతలు ఉన్నారన్నారు. వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. పాన్ ఇండియా సినిమాలు తీసే సత్తా తెలంగాణ వారికీ ఉందన్నారు. లోకల్ టాలెంట్‌ను అందరూ సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన తర్వాతనే తనకు సన్మానం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written